అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
సోమవారం 10 జులై 2023

తైక్వాండో అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్



తైక్వాండో అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ స్టేట్ సెక్రెటరీ వజహ అలీ ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వేదవ్యాస్, ప్రధానకార్యదర్శిగా మహేందర్, ట్రెజరర్‌గా అశోక్, చైర్మన్‌గా బిమ్సేన్ రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను సత్కరించి అభినందనలు తెలిపారు.

స్పీచ్ థెరపీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

స్పీచ్ థెరపీ కేంద్రాల ద్వార పిల్లల్లో బాషా నైపుణ్యాలు మెరుగవుతాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన బ్రాయిట్ ఆర్టిజం స్పీచ్ థెరపీ కేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి కేంద్రాన్ని ప్రారంభించారు. స్పిచ్ థెరపీ ద్వారా పిల్లలతో పాటు పెద్దల్లోనూ భాష నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు.



సమ్మెలో కార్మికులు..అవస్థల్లో పల్లెలు..!

- విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు
- గ్రామాల్లో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం
- పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న జిల్లావాసులు

తమ సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ పారిశుధ్య కార్మికులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సమ్మెబాట పట్టారు. ఈ నెల 6వ తేదీ నుంచి విధులు బహిష్కరించి మండలాల వారీగా నిరసన చేపడుతున్నారు. వేతనాలు పెంచాలని..విధులను రెగ్యూలర్ చేయాలని, ప్రమాదబీమా, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం వీరి సమస్యలపై స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. వీరు విధుల్లో లేకపోవడం మూలంగా పల్లెల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతోంది. మురికికాల్వలు శుభ్రం చేయకపోవడంతో కంపు వాసన కొడుతోంది. రోజువారీ చేయాల్సిన పనులన్నింటికీ ఆటంకం ఏర్పడింది. దీంతో వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంటుంది. అధికార యంత్రాంగం ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో పారిశుధ్యలోపం కారణంగా వివిధ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని జిల్లావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతున్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు సమ్మె బాట పట్టారు. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన పరిష్కరించాలని, మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇది వరకే పలుమార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం స్పందించలేదు. దీంతో కార్మికులు సమ్మెలోకి వెళ్లి నిరసన చేపట్టాలని భావించి గత నాలుగు రోజులుగా విధులు బహిష్కరించారు. గ్రామాలను వీడి మండల కేంద్రాల్లో నిరసన చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వేలాది మంది పంచాయతీ కార్మికులు సమ్మె చేపట్టడంతో గ్రామాల్లో పారిశుధ్యం స్తంభించిపోయింది. రోజువారీగా చేపట్టే రోడ్లు, మురికికాల్వలు శుభ్రం చేయడం, ఇంటింటి చెత్త సేకరణ, డంపింగ్‌యార్డు నిర్వహణ, హరితహారం మొక్కలకు నీళ్లు పట్టించడం తదితర పనులన్నీ నిలిచిపోయాయి. ఇన్నాండ్లు పరిశుభ్రంగా ఉన్న పల్లెలన్ని పారిశుధ్య లోపంతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే ఉండటం..ఇదే సమయంలో వర్షాలు కురుస్తుండటంతో సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తమవుతోంది.



చొరువ చూపని ప్రభుత్వం..!

పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతూ స్వచ్ఛతలో అవార్డులు వచ్చేందుకు కృషిచేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మల్టిపర్పస్ పేరుతో పని భారం మోపుతూ కార్మికులతో పనిచేయిస్తోంది. అరకొర వేతనాలు అందజేయడంతో ఆర్థిక భారం భరిస్తున్నా కార్మికులు గ్రామాలు స్వచ్ఛత కోసం పాటుపడుతున్నారు. ప్రస్తుతం నెలకు రూ.9500 వేతనం అందిస్తుండగా కార్మికులు కనీసం రూ.26వేల చొప్పున అందించాలని కోరుతున్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు. కానీ ప్రభుత్వం వీరి సమ్మెపై స్పందించడంలో అలసత్వం వహిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్మికుల కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడటంతో సీజనల్ వ్యాధుల ముప్పు కూడా చాలా వరకు తగ్గింది. ఆయా గ్రామాల ప్రజలు సైతం వీరి పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రభుత్వం స్పందిచకపోవడం మూలంగా గ్రామాలు మళ్లీ మునుపటి పరిస్థితులను తలపించేలా మారుతున్నాయి. సీజనల్ వ్యాధుల ముప్పుపై ఆయా గ్రామాల ప్రజల్లోనూ ఆందోళన కనిపిస్తోంది. ప్రభుత్వం వీరి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం

-బొజ్జ ఆశన్న, పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి



పల్లెల పరిశుభ్రతకు పాటుపడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. కార్మికులు విధుల్లో చేరాలని కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ పద్ధతి సరికాదు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించే వరకు సమ్మె కొనసాగుతుంది.



ఆర్టీసీ టీ-9 టికెట్ ఇక నుంచి 12 గంటలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గ్రామీణ, పట్టణ ప్రయాణికుల ఆర్థికభారం తగ్గించేందుకు అందుబాటులోకి తెచ్చిన 'టి-9 టికెట్' సమయాల్లో మార్పులు చేసింది. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఈ టికెట్ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్తిస్తుందని ప్రకటించిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే ఈ టికెట్ చెల్లుబాటు అయ్యేదని ప్రయాణికుల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ టికెట్‌ను సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు పెంచుతూ సంస్థ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రూ.100 చెల్లించి ఈ టికెట్‌ను కొనుగోలు చేసిన ప్రయాణికులు తిరుగు ప్రయాణంలో రూ.20 కాంబి టికెట్‌తో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ ప్రయాణించవచ్చని తెలిపారు. తిరుగు ప్రయాణంలో మాత్రమే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రూ.20 కాంబీ టికెట్ వర్తిస్తుందన్నారు. టి-9 టికెట్ సవరణ సమయాలు, రూ.20 కాంబి టికెట్ ఈ నెల 9 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆర్టీసీ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

11న యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

- యువత పాల్గొని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 11న యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ చేపడుతున్నట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మావల బైపాస్ నుంచి పట్టణంలోని పాత బస్టాండ్ వరకు సాగే ఈ ర్యాలీలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని, తమ గళాన్ని వినిపించాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారని ఆరోపించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. అలాగే నిరుద్యోగ యువకులకు రూ.3016 నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయకపోవడం లాంటి ప్రధానమైన సమస్యలపై పోరాడేందుకు యువ పోరాట యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కీజర్ భాయ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి చరణ్‌గౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు అర్బత్ ఖాన్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాహెర్ ఖాన్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, మగ్ధుమ్ పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్



నవతెలంగాణ-ఇచ్చోడ

మండలంలో ఒడ్డార్‌గూడ, సిరిచేల్మ గ్రామాల్లో ఏఐసీసీ సభ్యుడు డా.నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు డిక్లరేషన్స్‌లో పొందుపరచిన హామీలను వివరించారు. రాబోవు ఎన్నికలో కాంగ్రెస్‌ని ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ నియోజక వర్గ నాయకులు కుంరం కోటేష్, జాదవ్ వసంత్, ఇచ్చోడ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆసిఫ్ ఖాన్, గుడిహత్నూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్యాల కరుణాకర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ నాగ్‌నాథ్, ఎస్టీ సెల్ నియోజక అధ్యక్షుడు ఆత్రం గంగారాం, బొంగురాల మల్లయ్య ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దుల జైపాల్, మాజీ సర్పంచ్ భైరి లచ్చన్న పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1988-89 బ్యాచ్ 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. దాదాపు 34 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు. అపూర్వ కలయిక పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. చిన్ననాటి స్కూల్లో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఇదే బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు మాట్లాడుతూ ఆయా రంగాల్లో సంతోషంగా ఉన్నారని తెలిపారు. 34 సంవత్సరాల తర్వాత జరిగిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లారెడ్డి, దేవారెడ్డి, సత్తయ్య మురళిగౌడ్, దేవాగౌడ్, కొండూరు రమేష్, ఈవీఎస్ రెడ్డి, కిషోర్ కుమార్ పాల్గొని, ప్రసంగించారు. 1988-89బ్యాచ్ కి చెందిన విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వంటా వార్పు



కౌటాలలో..

నవతెలంగాణ-కౌటాల

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నాగేష్ అన్నారు. ఆదివారం పంచాయతీ కార్మికులు నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీల్లో సుమారుగా 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారని, ప్రభుత్వం వీరందరిని వెంటనే పర్మినెంట్ చేయాలని, జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించిన వేతనాలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం అందించాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను కొనసాగిస్తామంటూ హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు జాడి మొరేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి మోర్లె నాగేష్, వీరితో పాటు కార్మికులు శంకర్, దేవాజీ, బ్రహ్మయ్య, కులాబ్‌రావు, మల్లయ్య పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ : పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగేది లేదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ స్పష్టం చేశారు. కాగజ్‌నగర్ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. 11వ పీఆర్సీ కోసం కార్మికులు పోరాటం చేస్తున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. జీఓ నెంబర్ 48 ద్వారా పంచాయతీ కార్మికులకు అదనపు పని భారం మోపారనీ, జీఓ నెంబర్ 51 ద్వారా పని భద్రతను దూరం చేశారని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం, ప్రమాద భీమా రూ.10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బి.రమేష్, చైన్ రావు, రాజ్‌కుమార్, కుమార్, ధర్మయ్య, కె.మహేష్, నాగేశ్వర్‌రావు, నరేందర్, సురేందర్ పాల్గొన్నారు.



నార్నూర్‌లో..

నార్నూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కొట్నాక్ సక్కు అన్నారు. ఆదివారం గాదిగూడ మండల కేంద్రంలో నాలుగో రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం మెమో నెంబర్ 48ని తీసుకువచ్చి పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని భారాన్ని వేసిందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని అన్నారు. వారి వెంట మండల ఎస్ఎఫ్ఐ నాయకులు గెడం సెడ్మా పంచాయతీ కార్మికులు ఉన్నారు.



కాగజ్‌నగర్‌లో..



కౌటాలలో..

ఘనంగా క్వారీ జాతర వేడుకలు

- కిక్కిరిసిన దుర్గామాత ఆలయం



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని ఘడ్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని క్వారీ దుర్గాదేవి జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు వచ్చారు. జాతరలో భక్తులు వారి వాహనాలకు పూజలు చేసి వనదేవతలకు జడతపిల్ల రూపంలో కోళ్లను, మేకలను బలిచ్చారు. అనంతరం అక్కడే కుటుంబ సభ్యులతో కలిసి వంటలు చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు తీరినారు. జాతరకు వచ్చే భక్తుల కోసం మంచిర్యాల నుండి ప్రత్యేక బస్సులను నడిపారు. పోలీస్ శాఖ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బారి బందోబస్తు ఏర్పాటు చేసింది. భక్తుల కోసం ఉచిత మంచినీరు, అల్పాహారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే దివాకర్ రావు, మాజీ ఎమ్మెల్సి ప్రేమ్ సాగర్ రావు, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు సమర్పించుకున్నారు. భక్తుల రద్దీతో జాతర ప్రాంతం కిటకిటలాడింది. వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

బంజారా పాట ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని గంగాపూర్ గ్రామంలో జగదాంబదేవి సేవాలాల్ ఆలయంలో బంజారా వనకోకిల, కవి, గాయకుడు బంకట్ లాల్ రచించిన రామారావ్ మహారాజ్ పాటను ఆదివారం బంజారా నాయకులు ఆవిష్కరించారు. ముందుగా ఆలయంలో పూజలు చేసి పాట షూటింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీరా శ్యామ్ నాయక్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ అడే, మాజీ ఎంపీటీసీ రమేష్ రాథోడ్, బంజారా నాయకులు నరహరి, రవీందర్, గజేందర్ గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

20న ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం అదిలాబాద్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా నుంచి తెలంగాణ ఉద్యమకారులు హాజరై, ఈ సభను విజయవంతం చేయాలని అన్నారు. సమావేశంలో ఫోరం సభ్యులు ఉన్నారు.

అనునిత్యం జనపక్షం www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్
2
సోమవారం 10 జులై 2023

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఇచ్చోడ



మండల కేంద్రానికి చెందిన శిశు మందిరం పూర్వ ప్రధానచార్యులు లక్ష్మి భర్త బబేష్‌కి ఇటీవల ప్రమాదవశాత్తూ బైక్ ఢీకొట్టడంతో గాయాలపాలయ్యారు. రిమ్స్‌లో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారన్న విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారిని పరామర్శించి త్వరగా కోలుకొవాలని మనోధైర్యాన్నిచ్చారు. అలాగే మండలంలోని అడేగామ గ్రామానికి చెందిన శిశుమందిరం పూర్వ ప్రధానచార్యులు నారాయణరెడ్డి ఇంటి దగ్గరే పని చేస్తుండగా కింద పడటంతో గాయాలయ్యాయి. వారి ఇంటికి వెళ్లి కలిసి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామస్తులు సతీష్, మల్లేష్, గోపి ఉన్నారు.

టీ-9 టికెట్లపై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-తలమడుగు



టీ9 టికెట్లు, వికలాంగుల పాసులపై ఆర్టీసీ అందజేస్తున్న సేవలపై దేవాపూర్ గ్రామంలో విలేజ్ బస్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ ఆదివారం అవగాహన కల్పించారు. గ్రామాల్లోని ప్రజలకు ఆర్టీసీ బస్సు అందిస్తున్న సౌకర్యాలు, అతి తక్కువ రవాణా చార్జీలతో తీసుకెళ్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ టీఎస్‌ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫాతిమా, నాయకులు అబ్దుల్లా పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివాజీ గౌడ్

నవతెలంగాణ-నిర్మల్



తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొన్నం శివాజీగౌడ్ నియమితులయ్యారు. అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతను చేపట్టిన శివాజీగౌడ్‌కు ఆదివారం బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు, తోటి మిత్రులు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

ఎంఈఓను సన్మానించిన సీఆర్పీలు



నవతెలంగాణ-కుభీర్

ఉత్తమ మండల విద్యాధికారికిగా అవార్డు అందుకున్న బద్దోళ్ల చంద్రకాంత్‌ను ఆదివారం మండలంలోని సీఆర్పీలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఆర్పీలు మాట్లాడుతూ ఎంఈఓ తన విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజు పాఠశాలలను సందర్శించడంతో పాటు ఉపాధ్యాయుల పని తీరును, విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలు పరీక్షించేవారు. పాఠశాలల్లోని రికార్డుల నిర్వహన తీరును పరిశీలించేవారని అన్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి, ఉత్తమ అవార్డును ప్రభుత్వం అందజేసిందని అన్నారు. అదేవిధంగా కుభీర్, లోకేశ్వరం మండలాలకు ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు, గణేష్, గంగాధర్, రాజేశ్వర్, ప్రమోద్ ఉన్నారు.

డాక్టర్ సెల్ ఆదిలాబాద్ జిల్లా చైర్మెన్‌గా డా.వన్నెల అశోక్



నవతెలంగాణ-తాంసి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్ సెల్ ఆదిలాబాద్ జిల్లా చైర్మెన్‌గా టీపీసీసీ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్‌ను నియమించారు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ వన్నెల అశోక్‌ను మండల నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు, ఆయనను శాలువాతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన చైర్మెన్‌కు డాక్టర్ సెల్ రాష్ట్ర చైర్మెన్ డా.విశ్వతేజేశ్వర్ రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాంసి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కౌడల సంతోష్, నాయకులు బుజ్జన్న, లక్ష్మీపతి, రజావలి, గంగారాం, నారాయణ, చిన్న రాంరెడ్డి, గంగారెడ్డి, హనుమాండ్లు, రామన్న యాదవ్, ఉత్తమ్, రామదాస్‌లు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర మందిరంలో తాళా సప్తమి వేడుకలు



నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పార్డి(బి) గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర మందిరంలో ఆదివారం ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో తాళా సప్తమి వేడుకలు స్థానిక సర్పంచ్ తూము పుష్పలత రాజేశ్వర్, మండల అధ్యక్షురాలు తూము లక్ష్మీబాయి, ఆలయ కమిటీ అధ్యక్షుడు మోహన్ ఆలయ పూజారి జాంగం దత్తాత్రి, రాజరాజేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి సప్తమి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షడు మోహన్ మాట్లాడుతూ పురాతన కాలం నుంచి ఆనవాహితిగా వస్తున్న ఆచారాన్ని ఇప్పటి వరకు కొనసాగిస్తున్న ఆచారాన్ని మారువకుండా ఈ వేడుకలు ఏడు రోజుల పాటు కొనసాగించి, ప్రతి రోజు ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చివరి రోజున శ్రీ కృషినికి ఉయ్యాల వేసి నామకరణం జరిపించి, ఉట్టి కొట్టే కార్యక్రమం జరిపించి, గ్రామస్తులకు అన్నదానం చేసి ముగింపు చేస్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, మాజీ సర్పంచ్ మల్లన్న మార్కెట్ మాజీ డైరెక్టర్ చిమ్మన్ పోశెట్టి, శేరి సురేష్ బాబు, రాజేశ్వర్, వడ్ల రాజన్న, లింబాద్రి, స్వామి, గ్రామస్తులు ఉన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లోని గుంతల పూడ్చివేత

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో ఆదివారం ఆర్టీసీ బస్టాండ్‌లోని గుంతలను ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టితో పూడ్చి వేశారు. రహదారి మరమ్మతులకు కోసం తీసిన మట్టితో బస్టాండ్‌లోని గుంతలను పూడ్చారు. వర్షాకాలం నేపథ్యంలో గుంతలతో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్ తెలిపారు.

ఎమ్మెల్యే గారు.. మా బాధలు చూడండి..

- రోడ్డు సౌకర్యం లేని దుబ్బగూడ గ్రామం
- వర్షా కాలంలో బురదతో సతమతం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

ఆదొక ఆదివాసీ గ్రామం ప్రధాన రోడ్డుకు సుమారు రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. పాలకులు మారిన వీరి బతుకులు మాత్రం మారడం లేదు. కనీసం రోడ్డు సౌకర్యం సైతం లేదంటే అతిశయోక్తి కలుగక మానదు. మండలంలోని భిక్కుతాండ, శంకర్ గూడ రెండు పంచాయతీ పరిధిలో వచ్చే గ్రామమే దుబ్బగూడ, రెండు గూడాలుగా వీడి పోయిన ఈ ఆదివాసీ గ్రామంలో సుమారు 80 కుటుంబాలు నివశిస్తున్నాయి. వీరు ప్రతి నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రావాలన్న, ముత్నూర్‌లోని వారాంతపు సంతకు రావాలన్న రోడ్డు సౌకర్యం లేక పోవడంతో ప్రయివేట్ ఆటోలు ఇతర వాహనాలు ఆ గ్రామానికి వెళ్లవు అత్యవసర సమయంలో ఈ గ్రామానికి అంబులెన్స్ సైతం వెళ్లలేని దుస్థితి ఉందని గ్రామస్తులు సుదర్శన్, దస్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక అత్యవసర వేళల్లో ప్రయివేట్ ఆటోలు రూ.200 నుంచి రూ.500 వరకు కిరాయి ఇవ్వాల్సి వస్తోందన్నారు. వర్షాకాలంలో తమ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే పీడీఎస్ బియ్యం కోసం బురదలో కాలి నడకన వెళ్లాల్సి వస్తోందన్నారు. పాలకులు ఎన్నికల వేల తమ గ్రామానికి వచ్చినప్పుడల్ల బీటీ రోడ్డు వేస్తామని హామీలు ఇస్తున్నారే తప్ప సమస్య మాత్రం తీర్చడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో 2022-23 సంవత్సరానికి నియోజక వర్గం అభివృద్ధి కింద రూ.52 కోట్లు రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు పాలకులు తెలిపారు. ఈ దుబ్బగూడ రోడ్డుకు నిధులు మంజూరైన ఇంతవరకు పనులు మాత్రం ప్రారంభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆ గ్రామస్తులు తమ గ్రామానికి రోడ్డున ఎప్పుడు నిర్మిస్తారని గంపెడు ఆశలతో ఎదురు చూస్తున్నారు.

రోడ్డు లేక అంబులెన్స్ రావడం లేదు

ఆడ శంకర్, గ్రామం దుబ్బ గూడ.గ్రామం



రోడ్డు లేక పోవడంతో అంబులెన్స్ వాహనం రావడం లేదు. అత్యవసర సమయములో ఇబ్బందులు పడుతున్నాం. సకాలంలో వైద్యం అందక గతంలో ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మించాలి.

బూటకపు మాటలను ప్రజలు నమ్మొద్దు

- రిటైర్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేఖ నాయక్



నవతెలంగాణ-ఖానాపూర్

ప్రజలను పక్కదోవ పట్టిస్తూ, బూటకపు మాటలను చెప్పే కొందరు వ్యక్తులను నమ్మొద్దని ఎమ్మెల్యే రేఖ నాయక్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలోని ఎల్ఆర్ ఫంక్షన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ గెజిటెడ్ సంఘం జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ వాలంటరీ రిటైర్‌మెంట్ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నానని అన్నారు. అంతేకాకుండా ఖానాపూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి ప్రజల తలలో నాలుకల ఉన్నానని అన్నారు. ప్రజలు, నాయకులు అందరూ కొత్తగా వచ్చిన నాయకుల మాటలను నమ్మొద్దని కష్టపడి పనిచేసే వారికి టికెట్ వస్తుందని అన్నారు. తాను చేసిన అభివృద్ధి మళ్లీ గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్యాం నాయక్ మాట్లాడుతూ తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని సమాజసేవ కోసం రాజకీయాల్లోకి వస్తున్నానని అన్నారు. తమ కుటుంబ సభ్యుల రాజకీయ జీవితం



ఆసిఫాబాద్ నుండి ప్రారంభమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ కుటుంబానికి రాజకీయ ఓనమాలు నేర్పిన ఆసిఫాబాద్ జీవితంలో మరిచిపోమని గుర్తు చేశారు. తన సతీమణి రేఖా నాయక్ సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాజకీయాల్లోకి రావాలంటే కఠోర శ్రమను చేయాలని అన్నారు. కొందరు వ్యక్తులు నిన్న మొన్న ఖానాపూర్‌కు వచ్చి కార్యకర్తలను ప్రజలను ఆయోమయంలో పడేస్తున్నారని అన్నారు. కానీ కార్యకర్తలు ధైర్యంగా ముందుకు వెళ్లాలని అన్నారు. అందుబాటులో ఉంటూ కష్టపడే వారికే ప్రజలు పట్టం కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాము నాయక్ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్, పుప్పాల శంకర్, ప్రదీప్, ఆమంద శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు మాల సంక్షేమ సంఘం మద్దతు



నవతెలంగాణ-తలమడుగు

గత ఐదు రోజులుగా ఏకధాటిగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తుండటంతో ఆదివారం వారికి మాల సంక్షేమ సంఘం మద్దతు పలికారు. ఈ సందర్భంగా మాల సంక్షేమ సంఘం నాయకులు నేతుల గంగన్న, కాడే శ్రీనివాస్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు గత ఐదు రోజుల నుండి ప్రభుత్వ కార్యాలయాల ముందు సమ్మె చేస్తున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో కార్మికులపై చిన్న చూపు చూస్తుందన్నారు. నిత్యవసర ధరలకు అనుకూలంగా గ్రామపంచాయతీ పరిశుధ్య కార్మికుల వేతనాలను పెంచాలని మాల సంక్షేమ సంఘం వారికి మద్దతుగా డిమాండ్ చేస్తుందన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నప్పటికీ అర్థాకలితోనే జీవనం కొనసాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పంచాయతీ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు నెరవేరని పక్షంలో కార్మికులకు మద్దతుగా జిల్లా వ్యాప్తంగా మాల సంక్షేమం సంఘంతో పాటు ఇతర సంఘాలను కలుపుకొని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న, మాల సంక్షేమ సంఘం నాయకులు రవి, ఇస్తారి, బంజ భూమన్న, అభిలాష్, చంటి, కాడే బాపూ, భూమన్న, సూర్య ప్రకాష్, రావుల నర్సింగు, పరిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అతిష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్నారని అన్నారు. వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. పంచాయతీ కార్మికుల గౌరవ వేతనాలను పెంచాలని అన్నారు. కార్మికులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల అధ్యక్షులు బాబాసాహెబ్ ఉన్నారు.

కడెం : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె ఆగదని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ అన్నారు. సీఐటీయూ నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు 4రోజుల నుంచి సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు 11వ పీఆర్సీని వర్తింపజేయాలని పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు నిర్వహణకు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి నిత్యం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 48ని తీసుకువచ్చి, పాఠశాలలను ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని అదనపు పని వారిపై వేసిందని అన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం చొరవ చూపాలని అన్నారు. నాలుగో రోజుకు సమ్మె చేరుకున్న సందర్భంగా గ్రామాలలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, కార్మికులను బెదిరిస్తున్నారని ఈ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు గోవింద్, మండల ఉపాధ్యక్షులు మహేష్, ప్రశాంత్, నర్సయ్య, రాములు, శంకర్ పాల్గొన్నారు.





పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పురుగులమందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జిల్లా కేంద్రంలోని కేఆర్‌కే కాలనీలో శనివారం చోటు చేసుకుంది. మావల పోలీస్ స్టేషన్ ఎస్సై విష్ణువర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. కేఆర్‌కే కాలనీకి చెందిన కపిల్(35) శనివారం రాత్రి కాలనీ శివారులో పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం అటుగా వెళుతున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. కపిల్ మద్యానికి బానిస అయ్యాడని, తరచు ఇంట్లో గొడవ చేయడంతో ఇంట్లో వాళ్లు తాగడం మానేయమని మందలించడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. కపిల్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ లక్ష్మణ్‌రావు, వైస్ ఎంపీపీ నర్సింగ్ రావు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన షేక్ అజర్‌కు రూ.47 వేల 500, షేక్ కరీంకు రూ.55 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతోగాను ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ వెంకటేష్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ రామారావు, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అలీ, బీఆర్ఎస్ కన్వీనర్ కోర్వ శ్యామ్, మల్కన్నా యాదవ్, మల్లయ్య యాదవ్, ఫాసి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి రూ.5లక్షల సాయం

- బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఆడే గజేందర్



నవతెలంగాణ-ఇచ్చోడ

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లకు రూ.5లక్షలు అందించనున్నట్టు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని కేశవపట్నం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఒకేసారి రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేయబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణరెడ్డి, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ ముస్తఫా, నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మెన్ కొత్తూరు లక్ష్మణ్, కేశవపట్నం మాజీ ఎంపీటీసీ రషీద్, ప్రెసిడెంట్ ఎస్‌కె బాబా, యువ నాయకులు బద్దం పోతారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

నవతెలంగాణ-ఇచ్చోడ



మండల కేంద్రంలో జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ నాయకులు ఏబీవీపీ జెండాను ఆవిష్కరించి జాతీయ విద్యార్థి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగరపు రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల కోసం హక్కుల కోసం అనేక ఉద్యమాలు అంతులేని పోరాటాలు చేస్తూ విద్యార్థులకు, సమాజానికి అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు దేగల సాయి, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ రాథోడ్ అజయ్, నగర సంయుక్త కార్యదర్శి సాయి వివేక్, కార్తిక్, శీను, వినీత్, తేజురెడ్డి, దినేష్, మణి, ప్రణయ్, చరణ్, విజయ్, శివ, పెందుర్ సాయి, అర్జున్ పాల్గొన్నారు.

బేల : విద్యార్థుల సమస్యల కోసం నిరంతరంగా పనిచేస్తూ దేశం కోసం విద్యార్థులను జాతీయ వాదులుగా విద్యార్థులను ఏబీవీపీ తయారు చేస్తుందని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మడవార్ హరీష్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తాలో ఆదివారం ఏబీవీపీ 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భరతమాత, అంబేద్కర్, వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ మడవార్ హరీష్‌రెడ్డి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ సంఘమేనని అన్నారు. విద్యార్థి సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ ఎంతోమంది విద్యార్థులను జాతీయ వాదులుగా తయారు చేసిన సంఘం ఏబీవీపీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ శివనిత్‌వార్ ఓం ప్రకాష్, రాము బర్కడే, అగర్‌కార్ ఆకాష్, ఉప్పల్‌వార్ నారాయణ్, కృష్ణసాయి, రోహిత్, పవన్‌రెడ్డి పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్

సోమవారం 10 జులై 2023

సమాజాన్ని చైతన్యం చేసేది ఉపాధ్యాయులే

నవతెలంగాణ-జన్నారం



సమాజాన్ని చైతన్యం చేసేది ఉపాధ్యాయులేనని వైస్ ఎంపీపీ సుతారి వినయ్ అన్నారు. మంచిర్యాల జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలం శ్రీలంక కాలనీకి చెందిన ప్రవీణ్‌ను ఆదివారం ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే శ్రీలంక కాలనీలో నిర్వహించిన పోచమ్మ బోనాలలో కూడా వైస్ ఎంపీపీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాలనీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 5వ ర్యాంకు సాధించిన మాతృశ్రీ విద్యార్థులు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఇంటర్మీడియట్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన సప్లమెంటరీ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని టి.అక్షయ 463 మార్కులతో రాష్ట్రంలో ఐదో ర్యాంకు సాధించగా, జె.సాత్విక 461 మార్కులతో ఏడవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు ప్రసాద్, బాలాజీ, లింగమూర్తి, పవన్ లతోపాటు అధ్యాపక బృందం అభినందించారు. మరిన్ని ఉత్తమ ర్యాంకులు సాధించడానికి ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

టీ-9 టికెట్ ప్రయాణికులు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



టీఎస్ఆర్టీసీ నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన టీ-9 టికెట్ డిపో పరిధిలోని ప్రయాణికులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ శ్రీధర్ తెలిపారు. ఆదివారం టీ-9 టికెట్ల వివరాలను వెల్లడిస్తూ గతంలో రూ.వంద టీ-9 టికెట్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే వర్తించేదని అన్నారు. ప్రస్తుతం దాని సమయాన్ని మరో మూడు గంటలకు పెంచి రాత్రి 9 గంటల వరకు అనుమతించడం జరుగుతుందన్నారు. 12 సంవత్సరాల పైబడిన మహిళలు 60 సంవత్సరాలు దాటిన మగవారికి ఈ అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. సాధారణంగా ఆర్టీసీలో 60 కిలోమీటర్ల దూరంకి రూ.120 నుండి రూ.140 రానుపోను ఖర్చవుతుందని, టీ-9 టికెట్ ద్వారా రూ.40 వరకు ఆదా చేసుకోవచ్చని ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జన్నారం

మండలం మొర్రిగూడ గ్రామ పంచాయతీ తిర్మనిగూడ దళితుల విజ్ఞప్తి మేరకు గ్రామంలో పర్యటించిన ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ వినోద్ నాయక్‌తో గ్రామస్తులు తమ సమస్యలు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సమస్యలు నెలకొన్నాయి అని, వరదలు వస్తే తలదాచుకోనే పరిస్థితి లేదన్నారు. రోడ్ సౌకర్యం, డ్రైనేజ్ సౌకర్యం సరిగా లేవని, కొత్తగా పెన్షన్ లేక ఎన్నో కష్టాలు పడుతున్నారన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తా అని ప్రకటించిన రాష్ట్రంలో దళితులు ఎన్నో కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ గ్రామస్తులకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, రోడ్ సౌకర్యం, వైకుంఠ ధామం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడిస్తేనే ఈ గ్రామ సమస్యలు తీరుతాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలు చెప్పటానికి మహిళలు ముందుకు రావడం ప్రభుత్వానికి సిగ్గు చేటు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బద్దేశ్, శాంతయ్య, దేవక్క, భూమక్క, అమృత, లక్ష్మీ, దీపిక, తిరుపతి, రమేష్, గంగన్న, మల్లేష్, రాజేష్, సతీష్, అజయ్, సిద్ధూ పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో నేడు, రేపు స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి గిరిజన గురుకుల కళాశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో చేరగోరు విద్యార్థులకు నేడు అనగా ఈ నెల 10, 11వ తేదీల్లో స్పాట్ కౌన్సిలింగ్ ఉంటుందని ఆసిఫాబాద్ పీటీజీ ప్రిన్సిపల్ సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10వ తేదీన బాలికలకు కేబీ కాంప్లెక్స్ ఉట్నూరులో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 11వ తేదీన బాలురకు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు, అన్ని ధ్రువీకరణ పత్రాలతో పదో తరగతి పాస్ అయిన గిరిజన విద్యార్థులు హాజరుకావాలని పేర్కొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ఇంధన పెల్లి ప్రభుత్వ పాఠశాలలో 2003-04 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్కచోట చేరి సందడి చేశారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చదువు చెప్పిన గురువులకు వందనం చేస్తూ ఘనంగా సన్మానించారు. వివిధ వృత్తులలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు. తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవిత విశేషాలు, కుటుంబ నేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు. తమ చిన్నతనంలో ఎలా కేరింతలు కొడుతూ అనుభవించారో అదే విధంగా జీవితంలో ఈ రోజు ఇన్ని సంవత్సరాల తరువాత అదే జోష్‌తో కేరింతల నడుమ వేడుక నిర్వహించారు.

14లోగా దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 14లోగా దోస్త్ వెబ్‌సైట్ ద్వారా డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌డి లక్ష్మినరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు సమయంలో సాంకేతిక సమస్యలు వస్తే కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. కళాశాలలో ప్రత్యేకంగా ఆన్‌లైన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశామని, ఇతర వివరాలకు 7013607011ను సంప్రదించాలని సూచించారు.

ఎస్పీఎం పున:ప్రారంభంలో

కేటీఆర్‌తో రహస్య ఒప్పందం

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సిర్పూరు పేపర్ మిల్లు పున:ప్రారంభంలో రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి కేటీఆర్‌కు, స్థానిక ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు, జేకే పేపర్ మిల్లు యాజమాన్యానికి మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. ఆదివారం స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాలులో సిర్పూరు పేపర్ మిల్లు కార్మికులతో ఆయన సమావేశమయ్యారు. ముందుగా ఆయన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మిల్లు పున:ప్రారంభంలోనే భారీ ఎత్తున కుంభకోణం జరిగిందని అన్నారు. అందుకే కార్మికులకు అన్యాయం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే నోరు మెదపడం లేదని అన్నారు. స్థానికేతరులకు అధిక వేతనాలు, స్థానికులకు తక్కువ వేతనాలు ఇస్తున్నారని విమర్శించారు. మిల్లు నుండి వెలువడే కలుషిత నీరు, గాలి స్థానికులు పీల్చి రోగాల బారిన పడితే లాభాలు మాత్రం స్థానికేతరులకా అని ఆయన ప్రశ్నించారు. కార్మికుల మధ్య ఐక్యత లేకుండా ఉండేందుకు గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదని అన్నారు. కార్మిక మంత్రి మల్లారెడ్డికి వందల కోట్ల కుంభకోణాలు కావాలే తప్ప కార్మికుల సమస్యలు అవసరం లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇస్తానన్న బోనస్ రూ.35 వేలు ఎ క్కడికి పోయాయని ప్రశ్నించారు. కనీసం కార్మికులకు మిల్లులో క్యాంటీన్ సౌకర్యం లేకపోవడం బాధాకరమని అన్నారు. మిల్లులో ప్రమాదం జరిగితే రూ.30 లక్షలు అందించాలని, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబం నుండి వచ్చిన తనకు కార్మికుల సమస్యలు తెలుసని, వచ్చే ఎన్నికలలో తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు సిడం గణపతి, అర్షద్ హుస్సేన్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

ఓపీఎస్ పునరుద్ధరణకు ఉద్యోగులంతా ఏకం కావాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ నూతన విదానాన్ని రద్దుచేసి ఓపీఎస్ పునరుద్ధరణ చేయాలని చేస్తున్న ఉద్యమంలో ఉద్యోగులంతా ఏకం కావాలని ఉపాధ్యాయ ఐక్యవేదిన నాయకులు కోరారు. ఆదివారం జూలై 23న హైదరాబాద్‌లో నిర్వహించే ఓపీఎస్ పునరుద్ధరణ సదస్సును పోస్టర్లను ఆ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఐక్యవేదిక నాయకులు మేడి చరణ్‌దాస్, వైద్య శాంతి కుమారిలు మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల 30, 40 సంవత్సరాలు ప్రభుత్వ ఉద్యోగం చేసి సర్వీస్ అందించిన ఉద్యోగి రిటైర్ అయిన తరువాత పెన్షన్‌కు నోచుకోవడం లేదని దీనితో చివరి దశలో ఆర్థిక ఇబ్బందులకు గురై మానసికంగా శారీరకంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఉద్యోగికి పెన్షన్ గ్యారంటీ ఇవ్వగలిగిన పాత పెన్షన్ విధానం(ఓపిఎస్) పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. తన సర్వీస్‌లో ప్రభుత్వ విధివిధానాల కనుగుణంగా పనిచేసిన ఉద్యోగికి పెన్షన్ పొందడం హక్కు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ ఆర్డిఏ చట్టం రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసుకోవచ్చని కేంద్రం చెప్పిందని రెండు కూడా ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్నాయన్నారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు. దీనిని ఈ నెల 23వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే జె.ఎఫ్ఆర్ ఓపిఎస్ సదస్సు విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఐక్యవేదిక, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోయం ఇందు రావు, సంజయ్ కుమార్, జాదవ్ కిరణ్ కుమార్, తలండి లక్ష్మణ్, స్వర్ణలత శ్యాంసుందర్, హేమంత్ షిండే, కంపెల్లి ఉషన్న, తంగడిపల్లి రమేష్, లైసెట్టి ప్రీతి, కటకం మధుకర్, దుర్గం చరణ్ దాస్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హాజీపూర్



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల వివక్షత చూపుతుందని దానికి నిరసనగా సమస్యల పరిష్కారానికి జులై 12వ తేదీన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని వామపక్షాల విద్యార్థి జేఏసీ నాయకులు కోరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పీడీఎస్‌యూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మన ఊరు-మన బడి పథకంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు చేర్చి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేసి ప్రతి గురుకులానికి పక్క భవనాన్ని కేటాయించాలన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లాల శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీగౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు సికిందర్, నాయకులు రెగల్ల సిద్దార్థ, దుందిగాల అనిల్, సడెంక సిద్దార్థ పాల్గొన్నారు.

పెరిగిన వేతనాలు మహిళా కార్మికులకు అమలు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళా కార్మికులందరికీ పెరిగిన 11వ వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని హెచ్ఎంఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత జూన్ మాసంలో పెరిగిన వేతనాలు మహిళా కార్మికుల్లో కొందరికి మాత్రమే చెల్లించి, శిశు సంరక్షణ, మెటర్నిటీ సెలవుల్లో ఉన్న మహిళా కార్మికులకు పెరిగిన వేతనాలు చెల్లించకపోవడం వల్ల వారు తీవ్ర నిరాశ చెందుతున్నారని తెలిపారు. 2021 సంవత్సరం నుండి సంస్థలో పనిచేస్తున్నప్పటికీ తమకు పెరిగిన వేతనాలు ఎందుకు చెల్లించలేదని సంబంధిత అధికారులను సంప్రదిస్తే ప్రతి నెల కాకుండా ఏరియార్స్‌తో చెల్లిస్తామని దాటవేస్తున్నారన్నారు. సీఆర్పీ, పీఈఆర్,1ఆర్, 18 సర్క్యులర్‌ను సాకుగా చూపి శిశు సంరక్షణ, మెటర్నటీ సెలవులు పొందిన కాలంలో మహిళా కార్మికులకు వార్షిక ఇంక్రిమెంటు, ప్రమోషన్ ఇంక్రిమెంట్‌తో పాటు పెరిగిన వేతనాలు చెల్లించకుండా వారిని ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారని తెలిపారు. జూన్ 1వ తేదీ నుంచి ఆరవ తేదీ వరకు విధులు నిర్వహించిన రోజులకు పెరిగిన వేతనాలు చెల్లిస్తూ, ఏడవ తేదీ నుంచి 30వ తేదీ వరకు శిశు సంరక్షణ సెలవుల్లో ఉన్న కాలంలో పదవ వేజ్ బోర్డు వేతనాన్ని చెల్లించడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటి మెలిక పెట్టకుండా మహిళ కార్మికులందరికీ 11వ తేదీన ఒప్పందాన్ని బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్మికుల డిమాండ్లు సత్వరమే పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేశ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పంచాయతీ కార్మికుల డిమాండ్ సత్వరమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె 4వ రోజు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పరిశుభ్రతలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదన్నారు. అటువంటి కార్మికుల న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్మికులు ఎటువంటి ఉద్యోగ భద్రత లేకుండా అతి తక్కువ వేతనాలతో పనిచేయడం దారుణం అన్నారు. దేశంలోనే తెలంగాణ పంచాయతీలు ఆదర్శంగా నిలుస్తున్నాయంటే దానికి కారణం కార్మికుల అనే విషయం ప్రభుత్వానికి తెలుసని అన్నారు. అయినప్పటికీ వారి శ్రమను గుర్తించకపోవడం శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకపోవడం శ్రమ దోపిడీ చేయడమేనన్నారు. ఇప్పటికైనా జీఓ నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలని సూచించారు. డిమాండ్లు పరిష్కరించే వరకు కార్మికుల నిరవధిక సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు సమ్మయ్య, మాట్ల రాజు, శ్రీకాంత్, మహేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని ఇందన్‌పెల్లి గ్రామములో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడమే గాకుండా మిని సబ్‌స్టేషన్‌ను ఎర్పాటు చేసి పర్మినెంట్ లైన్ మెన్‌ను నియమించలని డిమాండ్ గ్రామస్తులు ఆదివారం మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రోడ్డుపై రాస్తారోకో చేశారు. దీంతో ఇరు వైపుల వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చివరికి స్థానిక అదనపు ఎస్సై, తానాజి నాయక్, పోలిసులు జోక్యం చేసుకొని ట్రాన్స్‌కో సబ్ ఇంజనీర్ అజయ్‌ను సంఘటన స్థలంకు పిలిపించి గ్రామస్తులతో మాట్లాడించారు. సమస్యను 20వ తేదీ లోపు పరిష్కరిస్తామని సబ్ ఇంజినీర్ హామీ నివ్వడంతో రాస్తా రోకో విరమించారు. ఈ కార్య క్రమంలో గ్రామానికి చెందిన రైతులు, యువకులు పాల్గొన్నారు.

రేపు జిల్లా కేంద్రానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు రాక



నవతెలంగాణ ఆసిఫాబాద్

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నెల 11న జిల్లా కేంద్రానికి రానున్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న హైదరాబాద్‌లో నిర్వహించే రాజకీయ ప్లీనరీకి సంబంధించి జిల్లాలోని నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్లీనరీకి సంబంధించి జిల్లాలో చేపట్టవలసిన వివిధ అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. జాతీయ అధ్యక్షుడు రానున్న నేపథ్యంలో సంఘంలోని వివిధ విభాగాల నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్ యువజన సంఘం అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ పాల్గొన్నారు.

సింగరేణి సేవాసమితిలో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులు, యోగా నేర్పుటకు శిక్షకులు కావాలని పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 15వ తేదీ లోపు అర్హత కలిగిన ధ్రువపత్రాలను జతపరిచి మందమర్రి జీఎం ఆఫీస్ పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లోని సేవాసమితి విభాగంలో అందజేయాలని పూర్తి వివరాలకు 9666135136, 9703279797 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

బ్రాహ్మణ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ మైదానంలో ఆదివారం నిర్వహించ తలపెట్టిన బ్రాహ్మణ గర్జనకు జిల్లా నుంచి నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల ఐక్యతను చాటుతూ ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రస్తుతం ఉన్న పథకాలలో లోపాలను సవరిస్తూ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. బ్రాహ్మణుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. గర్జన సభకు బయలుదేరిన వారిలో జిల్లా అధ్యక్షుడు వైరాగడే మనోజ్ కుమార్, నరేష్ శర్మ, బాలకిషన్, శేషగిరి, మంతెన రవీందర్, సతీష్, రమణ, శ్రీనివాస్ ఉన్నారు.

గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేయాలి

నవతెలంగాణ-జన్నారం



గ్రామాల్లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆదిలాబాద్ మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని తపాల్‌పూర్ గ్రామంలో ఇంటింటికి బీజేపీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు తెలపాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలే మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయన్నారు. ఎంపీటీసీలు కొంతం శంకరయ్య, దర్శనాల వెంకటస్వామి, మధుసూదన్‌రావు, నాయకులు బద్రీనాయక్, కొమురయ్య, జేల్లా అక్క పెల్లి, మల్లికార్జున్, యుగంధర్ పాల్గొన్నారు.

పురివిప్పి నెమలి నాట్యం

నవతెలంగాణ-రెంజల్

రెంజల్ మండలంలోని దర్గా సమీపంలో నెమలి నాట్యం చేస్తూ పురివిప్పగా, రోడ్డుపై వెళ్లే ప్రజలు ఆసక్తికరంగా తిలకించారు. సాయంకాలం వేళల్లో విశాలమైన వక్ఫ్ బోర్డ్ భూములలో నెమళ్లు తిరుగుతూ పురివిప్పి నాట్యం చేశాయి. రోడ్డుపై ద్విచక్ర వాహనంలో వెళ్లే వారు సైతం వాహనాలను నిలిపివేసి ఆహ్లాకదర దృశ్యాన్ని తమ ఫోన్‌లలో బంధించారు.


పురివిప్పి నాట్యం చేస్తున్న నెమలి

గల్ఫ్ బాధితుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామారెడ్డి

గల్ఫ్‌లో మృతి చెందిన ఉప్పల్వాయి గ్రామానికి చెందిన పురం సిద్ధిరాములు మృతదేహం ఆదివారం గ్రామానికి చేరుకోగా, గ్రామస్తులంతా కలిసి అంత్యక్రియలకు రూ 30,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ కొత్తొల్ల గంగారం, రైతుబంధు అధ్యక్షులు నారాయణరెడ్డి, మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అంత్యక్రియలో పాల్గొని, శవపేటికను మోశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పరవా రెడ్డి, ఆకుల లింగం, పల్లె నర్సింలు, ఎల్లయ్య, ప్రసన్నకుమార్ తదితరులు ఉన్నారు.



ఘనంగా బోనాల పండుగ


ఆదిలాబాద్‌టౌన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల పండుగ, ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలతో కలిసి డీసీసీబీ చైర్మెన్ బోనాల కుండను నెత్తిపై ఎత్తుకుని పోచమ్మ ఆలయానికి శోభయాత్రగా బయలుదేరారు. అనంతరం అమ్మవారికి బోనాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో ఆనందంగా ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే జోగు రామన్న ఆధ్వర్యంలో మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. కార్యక్రమానికి కేఆర్‌కే కాలనీ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు దాసరి ఆశన్న, అధ్యక్షులు భాస మాధవ్, ప్రధాన కార్యదర్శి ఎలగందుల రమణయ్య, ఆదిలాబాద్ జిల్లా పోప అధ్యక్షులు బేత రమేష్, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి రమేష్, రాష్ట్ర కార్యదర్శి మోర ఆశన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి పెంట వెంకన్న, సోషల్ మీడియా కన్వీనర్ కుర్ర నరేష్, గంగుల నరేష్, బీమర్తి లక్ష్మణ్, కట్కం శ్రీనివాస్, చాట్ల కృష్ణ, మోర స్వామి, మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆషాడ బోనాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆషాడ మాసం తొలి ఆదివారం కావడంతో పట్టణంలోని అతి పురాతనమైన పోచమ్మ తల్లి ఆలయానికి తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరారు. అమ్మవారికి ఇష్టమైన గారెలు, అప్పాలను నైవేద్యంగా సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు.

మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తుల తాకిడి...

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బోనాల పండుగ సందడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఇందులో భాగంగా పట్టణంలోని మహాలక్ష్మివాడలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో బోనాల సందడి నెలకొంది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి మహాలక్ష్మి అమ్మవారికి బోనాలను సమర్పించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తమ పిల్ల పాపలు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు వేడుకున్నారు.

బోనాల వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్...

తెలంగాణ సాంప్రదాయ బోనాల వేడుకలు పట్టణంలో వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని దక్షిణామూర్తి హనుమాన్ మందిర్ కాలనీలో చేపట్టిన సామూహిక బోనాల వేడుక శోభాయమానంగా సాగింది. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రంగినేని మనీషా వేడుకల్లో పాల్గొని బోనం ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు యువతులతో కలిసి డప్పుచప్పుళ్ల నడుమ బోనాల కుండలను ఎత్తుకొని ఆలయం వరకు శోభయాత్రగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.


ఆదిలాబాద్‌టౌన్


తలమడుగు మండలం సుంకిడిలో..

ఆసిఫాబాద్ : ఆషాడ మాసం మూడో ఆదివారం జిల్లా కేంద్రంలోని కసబ్‌వాడలో ఉన్న పోచమ్మ గుడికి భక్తులు పోటెత్తారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకున్నారు. దర్శనానికి వచ్చిన భక్తులను క్యూ పద్ధతిలో లోపలికి పంపించారు. ప్రత్యేక మొక్కులు మొక్కే వారితో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. సంవత్సరానికి ఒకసారి తప్పనిసరిగా మొక్కులు చెల్లించుకోనున్నట్లు భక్తులు తెలిపారు. తాము మొక్కిన మొక్కులు నెరవేరాలని భక్తులు పోచమ్మ తల్లికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.

లక్ష్మణచాంద : మండలంలో ఆదివారం గ్రామగ్రామాన బోనాల పండుగా ఘనంగా నిర్వహించుకున్నారు. పొట్టపెల్లి(కే) గ్రామస్తులు గోదావరి నదికి వెళ్లి పవిత్ర గోదావరి జలాలు తీసుకువచ్చి పోచమ్మ ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో స్థానిక పోచమ్మ ఆలయ పరిసరాలు కొలహాలంగా మారాయి.


తలమడుగు మండలం సుంకిడిలో..

తలమడుగు : సుంకిడి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. సికింద్రాబాద్ బోనాల పండుగ మాదిరిగానే సుంకిడి గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామస్తులందరూ కలిసి నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఆదివారం సుంకిడి గ్రామ సమీపంలోని పోచమ్మ ఆలయానికి డప్పు చప్పులతో వివిధ వేషాధారణలతో వచ్చి బోనాలు సమర్పించారు. ఈ బోనాల పండుగకు ఎక్కడ ఉన్నాగాని గ్రామానికి వచ్చి బోనాలు సమర్పించుకుంటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రామస్తులందరం ఐక్యతతో బోనాలు సమర్పించుకుంటున్నామని తెలిపారు. గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఆర్థికంగా ఎదిగి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. గ్రామ మహిళలు బోనాలు సమర్పించగా అదే గ్రామానికి చెందిన సుమన్ అనే యువకుడు మహంకాళి వేషధారణతో అందరిని ఆకట్టుకున్నాడు. బోనాల పండుగలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కాటేపల్లి సునీత రెడ్డి, గ్రామస్తులు అశోక్, దేవారెడ్డి, వెంకట్‌యాదవ్, లింగారెడ్డి, వివిధ గ్రామాలను వచ్చిన మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో అకాడి బోనాలు ఘనంగా నిర్వహించారు. పందిరిలొద్ది గ్రామంలో ఎర్మ శేకు ఆధ్వర్యంలో గ్రామప్రజలందరూ కలిసి బోనాలు సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయూరారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరి ఎర్మ రాయు పటేల్, మహాజన్ కృష్ణ, పందిరిలొద్ది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తాంసి : గ్రామ దేవతలకు అషాడ బోనాలను ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలకు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉదయాన్నే పిండి వంటలు చేసి అన్నం, పెరుగు, గారెలు గ్రామ దేవతలుగా పిలేచే పోచమ్మలకు బోనాలను సమర్పించారు. మిరుగు తొలకరి పండుగ అషాడం మాసంలో బోనాలను సమర్పించడం మన ఆనవాయితీ కుటుంబ సభ్యులు ఆయూరారోగ్యాలతో పాటు పంటలు సమృద్ధిగా పండాలని మొక్కులను సమర్పించుకున్నారు.


ఆసిఫాబాద్

ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు విజయవంతం చేయాలి

- రాష్ట్ర చైర్మెన్ చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆగస్టు 20న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కులో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మెన్ చీమ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అనేకమంది ఉద్యమకారులు అక్రమ కేసులు ఎదుర్కొని ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారులకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఝార్ఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులను గుర్తిస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.10 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని అన్నారు. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులకు ఉద్యోగాల్లో 20 శాతం కోటా కేటాయించాలని అన్నారు. ఉద్యమకారులకు పెన్షన్, ఉచిత బస్సు, రైల్ పాస్‌లు అందించాలని, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సురేందర్, శ్రీనివాస్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ దుర్గం రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట కేశవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు చిరంజీవి, తిరుపతి, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఆర్జీయూకేటీ కౌన్సెలింగ్



నవతెలంగాణ-బాసర

ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో పీయూసీ ప్రథమ సంవత్సర విద్యార్థుల ప్రవేశాలకు కౌన్సిలింగ్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. క్యాంపస్‌లోని ఆకాడమిక్ బ్లాక్‌లో మూడు రోజుల పాటు కౌన్సిలింగ్‌లో 1404 మంది విద్యార్థులకు గాను, 1251 మంది విద్యార్థులు కౌన్సిలింగ్‌కు హాజరు కాగా 153 మంది విద్యార్థులు కౌన్సెలింగ్‌కు గైర్హాజరైనట్టు డైరెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ నెల 24వ తేదీన క్యాంపస్‌లో విద్యార్థులు రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. నూతన విద్యార్థులకు అవగాహన సదస్సును వారం రోజులపాటు నిర్వహిస్తామని తెలిపారు. రెండవ విడత కౌన్సిలింగ్ తేదీలను త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి అకాడమిక్ ఇయర్ ప్రారంభమవుతుందన్నారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, కోఆర్డినేటర్లు పావని, దత్తు, సభ్యులు కుమార్ రాగుల, శ్రీకాంత్, అడ్మిషన్స్ కమిటీ సభ్యులు హరికృష్ణ, సునీత, కృష్ణ, సంతోష్ రెడ్డి, అధ్యాపకులు ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీపై అవిశ్వాసానికి రంగం సిద్ధం

- నాగిరెడ్డిపేట్‌లో రాజకీయ పరిణామాలు



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్(లింగంపేట్)

అసెంబ్లీ ఎన్నికలు సమీపి స్తున్న నేపథ్యంలో నాగిరెడ్డిపేట ఇన్చార్జ్ ఎంపీపీ రాజు దాసుపై అధికార పార్టీకి చెందిన ఎంపీ టీసీలు అవిశ్వాసానికి రంగం సిద్ధం అయ్యారు. దీంతో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒకేసారి రాజకీయాలు వేడెక్కా యి. తమదైన శైలిలో అధికార పార్టీకి చెందిన ఎంపీటీసీలు అవిశ్వాసానికి రంగం సిద్ధం చేసి ఎంపీపీ పదవిని చేపట్టడానికి కసరత్తు మొదలుపెట్టారు.

నాగిరెడ్డిపేట మండలంలోని తాండూరు గ్రామానికి చెందిన రాజు దాస్ తాండూర్ నుండి స్వతంత్ర ఎంపీటీసీ సభ్యునిగా గెలుపొందారు. తమదైన శైలిలో నాటకీయ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీల సభ్యుల మద్దతుతో నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నాగిరెడ్డిపేట ఎంపీపీ కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణవేణిపై ఎన్నికల పార్టీ విప్పును ధిక్కరించడంతో ఆమెపై వేటు పడింది. అప్పటినుంచి నేటి వరకు నాలుగు సంవత్సరాల పాటు వైస్ ఎంపీపీగా ఎన్నికైన రాజదాసు ఇన్చార్జ్ ఎంపీపీగా కొనసాగుతున్నారు. రాజు దాస్ తెలుగుదేశం పార్టీకి చెందిన సాను భూతిపరుడు. టిడిపి హయాంలో ఎమ్మెల్యే బి ఫాం చేతికి ఇచ్చిన అనంతరం తిరిగి బి ఫామ్ ను తీసుకున్నారు. ఈ నేపథంలో అధికార పార్టీ ఎంపీటీసీలు రహస్య ప్రదేశంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మెజార్టీ ఎంపిటిసిల మద్దతుతో అవిశ్వాసానికి రంగం సిద్ధం చేశారు. గత రెండు రోజుల క్రితం ఎంపీటీసీలు ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ నాయక్ వినతి పత్రం అందజేశారు.

చదరంగం మనిషి ఆలోచనాశక్తిని పెంచుతుంది

- రాష్ట్ర చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరాజ్ ఉర్ రెహమాన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

చదరంగం మనిషి ఆలోచనాశక్తిని పెంచుతుందని తెలంగాణ రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరాజ్ ఉర్ రహెమాన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓపెన్ టు అల్ ర్యాంకింగ్ చెస్ అండర్-13, అండర్-7 పోటీలకు జిల్లా కలెక్టర్ సతీమణి రేవతి, పట్టణ సీఐ జవ్వాజి సురేష్, సీఐ రమేష్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీలు ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చదరంగం పోటీలు మనిషి ఆలోచనాశక్తిని పెంచుతుందని అన్నారు. విద్యార్థులు చెస్ పట్ల ఆసక్తి పెంపొందించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత అసోసియేషన్‌తో పాటు, ఉపాధ్యాయులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కడతల రాకేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్‌బాబు, ఆసిఫాబాద్ జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సుధాకర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఈగ కనకయ్య, ముఖ్య ఆర్బిటర్ కల్పన, టోర్నమెంట్ కన్వీనర్ రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, ఒలంపిక్ సభ్యులు గోపాలకృష్ణ, బోయిన తిరుపతి, పీడీలు కార్తీక్, కిరణ్, సువర్ణ, యాదగిరి, కోటేశ్వర్‌రావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

విజేతలు వీరే...

150 మంది క్రీడాకారులు పాల్గొన్న క్రీడల్లో ఐదుగురు విద్యార్థులు విజయం సాధించారు. విజయం సాధించిన వారిలో మయుర్, కైవల్య (మంచిర్యాల), అజయ్ (రేపల్లెవాడ), సమ్మయ్య (చెన్నూర్), మణి, రశ్విత్ (మందమర్రి), శివకృష్ణ (రామకృష్ణాపూర్) ఉన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



నవతెలంగాణ-బెజ్జూర్

మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు ఏఐటీయూసీ మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 51ని వెంటనే సవరించాలని అన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులు అవుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలుచేయకుండా శ్రమ దోపిడికి గురిచేస్తుందని, న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్మికులు వసంత్ పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలకు రోజూవారీ కూలీ రూ.800 ఇవ్వాలి

నవతెలంగాణ-బెజ్జూర్

మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో ఆదివారం తాపీ మేస్త్రీల మండల అధ్యక్షుడు ఆదె అశోక్ అధ్యక్షతన తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాపీ మేస్త్రీలకు రోజువారీ కూలీ రూ.800 నిర్ణయించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో తాపీ మేస్త్రీల రోజు కూలీని రూ.800 పెంచుతూ యూనియన్ నిర్ణయించడం జరిగిందని అన్నారు. మేస్త్రీలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ విషయాన్ని ప్రతి ఒక తాపీ మేస్త్రీ తప్పకుండా రోజువారీ కూలీ రూ.800 తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రతి తాపీ మేస్త్రీపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వేరే మండల మేస్త్రీలు బెజ్జూర్ మండలానికి వచ్చి పని చేయరాదని యూనియన్ తీర్మానం చేయడం జరిగిందన్నారు. సమావేశంలో నాయకులు కోట తిరుపతి, పల్లికొండ రాజేందర్, డోల్కె వినాకర్, నక్క శ్రీను, కుమ్మరి రామయ్య, ఆశన్న, మహేష్, వాడే శ్రీను, పాకాల సంతోష్, కోట చంద్రయ్య, దుర్గం విలాస్, భక్తు రామయ్య, బబ్బులు నగేష్, వాడే పోచయ్య, మెస్రం అశోక్, రమేష్, హైమత్, సాజిత్, కృష్ణ పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-అదిలాబాద్ రూరల్

బేల ఫీడర్ నిర్మాణ పనుల్లో భాగంగా సోమవారం ఉదయం 10గంటల నుంచి 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని కారణంగా అదిలాబాద్ మండలంలోని బంగారిగూడ ఫీడర్ లైన్ నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. బంగారిగూడ, పిప్పల్‌దరి, అంకోలి, సాత్నాల సబ్ స్టేషన్ల పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, పై సబ్‌స్టేషన్ల పరిదిలోని వినియోగదారులందరు సహకరించాలని కోరారు.